క్లుప్తంగా

వైద్య శిబిరంలో 316 మందికి తనిఖీలు

నరసన్నపేట: స్థానిక మూడో నంబర్ సచివాలయంలో మాకివలస పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. 316 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇద్దరు రోగులను మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. శిబిరాన్ని ఎంపీడీవో రామకృష్ణ ప్రారంభించారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఈవో చిన్నారావు, మాకివలస ఆయుర్వేదిక్ వైద్యాధికారి సీతామహలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యాధికారి శిరీషా ఉన్నారు.

క్షతగాత్రునికి ఆర్థిక సాయం

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంట గ్రామానికి చెందిన బోర కరువయ్య కాలు విరిగిపోయి మంచానికి పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కుమ్మరిగుంట సచివాలయ వీహెచ్‌ఏ రవి సాహు మిత్రుల సహాయంతో రూ. 8 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని కరువయ్య ఇంటికి శుక్రవారం వెళ్లి అందించారు.

అభ్యర్థుల ఖర్చులను పక్కాగా లెక్కించాలి

- జిల్లా వ్యయ పరిశీలకుడు శర్వాణ కుమార్



ఎన్నికల విభాగాలను పరిశీలిస్తున్న శర్వాణకుమార్

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల వ్యయాలను పక్కాగా లెక్కించాలని జిల్లా వ్యయ పరిశీలకుడు శర్వాణకుమార్ స్పష్టం చేశారు. టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విభాగాలను శుక్రవారం పరిశీలించారు. టెక్కలి నియోజకవర్గంలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు వారు ఇప్పటివరకు చేసిన ఖర్చులపై ఆరా తీశారు. అలాగే వ్యయాలను పరిశీలించే సిబ్బందితో మాట్లాడుతూ పలు సూచనలు.. సలహాలు అందజేశారు. ఈయనతో పాటు రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ ఉన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

టెక్కలి రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలతో పాటుగా టెక్కలి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలలో అక్రమ మద్యం, డబ్బు వంటివి రవాణా జరగకుండా వాటిని అరికట్టేందుకు తనిఖీలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా టెక్కలిలోని జగతిమెట్ట జంక్షన్ వద్ద శుక్రవారం టెక్కలి ఏఎస్పై వెంకటరమణ ఆధ్వర్యంలో కేంద్రబలగాలు వచ్చిపోయే వాహనాలను వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఔషధ వ్యాపారులు నిబంధనలు పాటించాలి



షాపులో తనిఖీలు చేస్తున్న యుగంధర్

నరసన్నపేట: ఔషధ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టెక్కలి ఔషధ నియంత్రణ అధికారి ఎన్.యుగంధర్ హెచ్చరించారు. నరసన్నపేటలోని మారుతీనగర్ మొదటి వీధిలో ఉన్న మెడికల్ షాపులో నిర్వహించిన తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆస్టోడెక్స్ ఆయుర్వేదిక్ ఆర్థో ఆయిల్ అమ్మకాలు చేపట్టడాన్ని గుర్తించి కేసు నమోదు చేసినట్టు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మందు కీళ్ల వాతం అదుపు చేస్తుందని దానిపై ముద్రించడం ఔషధ నిబంధనలకు విరుద్ధమన్నారు. దీంతో దుకాణంలో తనిఖీలు చేపట్టగా ఆ ఆయిల్‌ను గుర్తించామన్నారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం

సారవకోట: మండలంలోని గుమ్మపాడు పంచాయతీ అక్కివలస శ్రీరామ మందిరంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణాన్ని అర్చకులు రామానుజాచార్యులు నిర్వహించారు. శ్రీరామ మందిర వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక, విశేష పూజలు జరిపారు. అనంతరం సీతారాముల ఉత్సవ మూర్తులకు కల్యాణాన్ని జరిపారు.

చలివేంద్రం ప్రారంభం

నరసన్నపేట: స్థానిక ఉమామహేశ్వర ఆలయం వద్ద చలివేంద్రాన్ని సిటిజన్ ఫోరం ప్రతినిధి పూర్ణారావు శుక్రవారం ప్రారంభించారు. రోజూ మజ్జిగ పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. మార్పు ఈశ్వరరావు, ఈశ్వరమ్మల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని వారి కుమారుడు విజయ్ తన మిత్ర బృందం సహకారంతో ఏర్పాటు చేశారు.



యంత్ర సాయం.. పండగలా వ్యవసాయం

- జిల్లాలో 291 యంత్ర సేవా పరికరాలు అందజేత
- రాయితీపై ట్రాక్టర్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికకాలు
- ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు రాయితీ

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ):



వ్యవసాయం దండగ అంటూ సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబే అప్పట్లో వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్టే తెలుగు దేశం పాలనలో అన్నీ రైతు వ్యతిరేక నిర్ణయాలే ఉండేవి. అడపాదడపా కొన్ని పథకాలు అమలు చేసినా అందులోనూ అక్రమాలే. నిజమైన రైతులకు న్యాయం జరిగేది కాదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక పరిస్థితి మారింది. అన్నదాత సంక్షేమమే లక్ష్యంగా పారదర్శకంగా పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండగా చేశారు. అలాంటి పథకాల్లో డాక్టర్ వైఎస్సార్ యంత్రా సేవా పథకం ఒకటి. సాగు వ్యయం కట్టడి చేయడమే లక్ష్యంగా అర్హులైన రైతులకు రాయితీపై ట్రాక్టర్లు, యాంత్రీకరణ పరికరాలు అందజేసి సేద్యకారులకు సాయంగా నిలిచారు. టీడీపీ హయాంలో రైతు రథాల పేరిట కోట్లాది రూపాయల కుంభకోణం చేసి తెలుగు తమ్ముళ్లు జేబులు నింపుకున్నారు. ఈ పరిస్థితికి స్వస్తి పలికి పారదర్శకంగా యంత్రపరికరాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో సాగుసలహా కమిటీలు ఏర్పాటు చేసి ఒక్కో గ్రూప్‌కు అన్ని రకాల రాయితీలతో వ్యవసాయాంత్రీకరణాలు, రుణాలు అందించి ప్రోత్సాహమందించారు.

పథకం అమలు ఇలా..

డాక్టర్ వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకం కింద మొత్తం 505 ట్రాక్టర్లు, 57 కంబైన్డ్ హార్వెస్టర్స్‌ను రైతులకు అందించారు. వరికోత, నూర్పిడి యంత్రాలను 40 శాతం రాయితీపై పంపిణీ చేశారు. ఒక్కో ట్రాక్టర్‌కు హార్స్‌పవర్ బట్టి రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు రాయితీ అందించారు. వరికోత, నూర్పిడి యంత్రానికి రూ.8.80 లక్షల రాయితీ వర్తింపజేశారు. ఐదురుగు చొప్పున ఉన్న గ్రూప్‌కి వ్యవసాయాంత్రీకరణాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీ పోగా మిగిలిన సొమ్మును డీసీసీబీ బ్యాంక్ ద్వారా రుణం అందించారు. తీసుకున్న రుణాన్ని మూడు నెలలకోసారి గానీ, ఆరు నెలలకోసారి గానీ చెల్లించే అవకాశం కల్పించారు.

ఈ చిత్రంలో ఉన్న రైతు పేరు జలమాన హరికృష్ణ. పాతపట్నం మండలం పెద్ద లోగిడి గ్రామం. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో వలస వెళ్లిపోదామనుకున్నారు. ఈ సమయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పాలిట దేవుడిలా మారి వ్యవసాయాంత్రీకరణాలు రాయితీపై ఇచ్చేందుకు ముందుకొచ్చి బ్యాంకు రుణం సైతం అందించేందుకు అవకాశాన్ని కల్పించారు. దీంతో రూ.10లక్షల విలువైన ట్రాక్టర్‌ను రూ.5లక్షలు బ్యాంకు రుణం, రూ.4లక్షలు సబ్సిడీ, లక్ష సొంత డబ్బులు పెట్టి తీసుకున్నారు. ఇప్పుడు తన వ్యవసాయ పనులు చేసుకోవడంతో పాటు గ్రామంలో మిగతా రైతులకు అద్దెకు ఇస్తూ ప్రతి నెలా మంచి ఆదాయం పొందుతున్నారు.



సంవత్సరం	సీహెచ్‌సీ గ్రూపులు	రాయితీ (లక్షల్లో)
2021-2022	325 ఆర్‌బీకే స్థాయి+ 35క్లస్టర్‌స్థాయి	రూ.1323.52
2022-2023	306 ఆర్‌బికేస్థాయి+ 22 క్లస్టర్ స్థాయి	రూ.1294.537

పారదర్శకంగా..



గతంలో వ్యవసాయ యంత్రపరికరాలు అద్దెకు తీసుకురావాల్సి వచ్చేది. వేలాది రూపాయలు ఖర్చయినా లాభం వచ్చేది కాదు. తెలుగుదేశం జెండా మోసినవారికే రైతురథాలు అందించారు. ఈ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి రైతుకు వ్యవసాయాంత్రీకరణ పరికరాలు అందించారు. వ్యవసాయం దండుగ కాదు పండుగ అని నిరూపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జీవితకాలం రుణపడి ఉంటాం.

– తమ్మినాన రామయ్య, సీతాపురం, వజ్రపుకొత్తూరు మండలం

నరసన్నపేటలో మూడు నామినేషన్ల తిరస్కరణ



నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్వో రామ్మోహనరావు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి దాఖలైన నామినేషన్లలో మూడు తిరస్కరించినట్టు ఎన్నికల అధికారి రామ్మోహనరావు తెలిపారు. నామినేషన్లను శుక్రవారం పరిశీలించారు. మొత్తం 11 నామినేషన్లు దాఖలు కాగా వీటిలో ధర్మాన కృష్ణచైతన్య, బగ్గు సుగుణతో పాటు ఇండిపెండెంట్ తాడి సత్య నామినేషన్లను తిరస్కరించినట్టు పేర్కొన్నారు. కృష్ణచైతన్య, బగ్గు సుగుణ పార్టీ పరంగా నామినేషన్లు వేసినప్పటికీ.. బీ-ఫారం సమర్పించలేదని, ఇండిపెండెంట్‌గా వేసిన సత్య అఫిడవిట్ నిబంధనల మేరకు సమర్పించలేదన్నారు. పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ కనకారావు ఉన్నారు.

టెక్కలిలో అన్నీ సక్రమమే..

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అభ్యర్థులు వేసిన నామినేషన్లను టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల సమక్షంలో వీటిని పరిశీలించారు. ఎనిమిది మంది అభ్యర్థులు వేసిన 14 నామినేషన్ల సెట్లు సక్రమంగా ఉన్నట్టు ప్రకటించారు.

వ్యాపారవర్గాలకు అండగా నిలిచాం



పోలాకి: వైఎస్సార్‌సీపీలో చేరిన జట్టు కలాసీ సభ్యులతో కృష్ణచైతన్య

పోలాకి: నియోజకవర్గ కేంద్రం నరసన్నపేటతోపాటు అన్ని వ్యాపార కేంద్రాల్లోనూ వ్యాపార వర్గాలకు అండగా నిలిచామని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. బొద్దాం, మగతపాడు, కోడూరు పంచాయతీల పరిధిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. పిన్నింటిపేటలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పిన్నింటిపేటను వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. జట్టు కలాసీలకు, ఆటో యూనియన్‌కు ప్రత్యేకంగా భవనాలు నిర్మించటంతోపాటు వ్యాపార భవనాల సముదాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. కాగా ఈ సందర్భంగా యూనియన్‌లకు భవనాల నిర్మాణంలో ఎంతగానో కృషి చేసినందుకు కృతజ్ఞతగా కృష్ణచైతన్య సమక్షంలో ఆటోయూనియన్, కలాసీ యూనియన్ సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండలపరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగి నాయుడు, వైస్ ఎంపీపీ కలగదండు తాతారావు, సర్పంచ్‌లు బెండి శ్రీనివాసరావు, ససపల సోమేశ్వరరావు, చింతు రాఘవరావు, ఎంపీటీసీ సభ్యుడు పైల మల్లేసు, స్థానిక నాయకులు సాలిన నగేష్‌కుమార్, గురివిల్లి అప్పారావు, కూన డిల్లీశ్వరరావు, చింతాడ ఉమ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీకే అండగా ఉంటాం



మేమంతా వైఎస్సార్‌సీపీ వెంటే అంటూ ప్రచార కరపత్రాలు చూపిస్తున్న నాయకులు

నందిగాం: పెద్దబాణాపురం నుంచి ఒకరిద్దరు టీడీపీలో చేరినంత మాత్రన ఎలాంటి నష్టం లేదని గ్రామమంతా వైఎస్సార్‌సీపీకే అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. ఇటీవల అచ్చెన్నాయుడు సమక్షంలో 45 కుటుంబాలు టీడీపీలో చేరినట్టు సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు పెడుతున్నారని.. కానీ వారిలో ఒకరిద్దరు మాత్రమే వైఎస్సార్‌సీపీ నుంచి వెళ్లారని మిగిలిన వారంతా టీడీపీ అభిమానులేనని స్పష్టం చేశారు. మొదటి నుంచి ఆ పార్టీలో ఉన్నవారికే కండువాలు కప్పి చేరికలు జరిగినట్లు చెప్పుకుంటున్నారని, ఎన్నికల ఫలితాల నాడు ఎవరికి మెజారిటీ వస్తుందో తెలుస్తోందన్నారు. ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌కు ఈ గ్రామం నుంచి అధిక మెజారిటీ రావడం ఖాయమన్నారు. నాయకులు కణితి నారాయణమూర్తి, బొమ్మాళి గున్నయ్య, నారంనాయుడు, పైల బలరాంనాయుడు, పైల కరుణాకర్, కొండాల కామరాజు, ప్రకాష్ ఉన్నారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

టెక్కలి: ప్రస్తుతం ఎండలు తీవ్ర రూపం దాల్చుతుండడంతో ప్రజలంతా వడదెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక గ్రామ సచివాలయం-1 పరిధిలో ఆరోగ్య సిబ్బంది నేతృత్వంలో ఎన్‌టీఆర్ కాలనీతో పాటు పలు వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి విద్యుత్ సబ్‌స్టేషన్ రూరల్ ఫీడర్ పరిధిలో శనివారం మరమ్మతులు చేపడుతున్నారు. దీంతో ఈ ఫీడర్ పరిధిలోని పలు గ్రామాలకు శనివారం ఉదయం ఏడు నుంచి 11 గంటల వరకూ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కోటబొమ్మాళి విద్యుత్‌శాఖ ఏఈ బి.వి.సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్నేవలస, చీపుర్లపాడు, చలమయ్యపేట, జియ్యన్నపేట, తర్లిపేట, చుట్టుగుండం, వరహాలమ్మపేట గ్రామాలకు కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేటి నుంచి యలమంచిలిలో ఉచిత కోచింగ్

జలుమూరు: మండల పరిధి యలమంచిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్, గణితం, ఫిజిక్స్ సబ్జెక్టులలో ఈనెల 27 నుంచి జూన్ ఏడో తేదీ వరకూ ఉచిత కోచింగ్‌ను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ మెండ రవికుమార్ గురువారం తెలిపారు. ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి కోచింగ్ ఇప్పిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- స్వీప్ బోర్డుపై కృష్ణదాస్ సంతకం



సంతకం చేస్తున్న కృష్ణదాస్

నరసన్నపేట: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని.. దీన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని నరసన్నపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓటు హక్కుపై ప్రచారంలో భాగంగా స్వీప్ పేరిట సంతకాల సేకరణకు ఆర్వో బోర్డును ఏర్పాటు చేశారు. దీనిపై ఎమ్మెల్యే శుక్రవారం సంతకం చేశారు. అనంతరం ఓటు ప్రాధాన్యతను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచాలని కోరారు.

కాపుతెంబూరులో వైద్య శిబిరం

నందిగాం: కాపుతెంబూరు గ్రామంలో రెండవ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సచివాలయ ఆవరణలో నందిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆర్.సుకన్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెమ్స్ గైనికాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక, జనరల్ మెడిసిన్ డాక్టర్ లిఖితలు 82 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ ధాతారాం, వీఆర్వో తారకేశ్వరరావు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలున్నారు.

అన్నివర్గాల మద్దతు వైఎస్సార్‌సీపీకే: కృష్ణదాస్



జలుమూరు: ఉపాధి వేతనదారులతో కృష్ణదాస్

జలుమూరు: రాష్ట్రంలో మహిళలు, రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువత తదితర అన్నివర్గాల మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉందని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. లింగాలవలస పంచాయతీ ఉసిరికజ్వాలలో ప్రచారం నిర్వహించి ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కసుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, దామ మన్మథరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బుక్కా లక్ష్మణరావు, పట్ట నూకయ్య మండల సలహాదారు పైడి విఠలరావు, వాన గోవిందరావు, గొలివి గోవిందరావు ఉన్నారు.

ఫ్యాన్ గుర్తు ప్రజలకు అండ..



నందిగాం: నరేంద్రపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

నందిగాం: ఫ్యాన్ గుర్తు ప్రజలకు అండని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. నరేంద్రపురం, నారాయణపురం, పాతినవానిపేట గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాంతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు కురమాన బాలక్రిష్ణారావు, అంబోడి విష్ణు, చిన్ని జోగారావు, కంచరాన శ్రీధర్, కణితి గిరి, తుంగాన శాంతారావు, పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాసరావు, మళ్ల సీతారాం, కణితి నారాయణమూర్తి ఉన్నారు.

జోరుగా దువ్వాడ ఎన్నికల ప్రచారం



టెక్కలి: బూరగాంలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం టెక్కలి మండలంలోని బూరంగా, శాసనాం, గూడెం తదితర పంచాయతీల్లో ప్రచారం చేపట్టారు. ప్రజలంతా దువ్వాడకు ఘనంగా స్వాగతించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు ఎల్.సంజీవరావు, ఎస్.అప్పలస్వామి, పి.సంతోషమ్మ, ఎంపీటీసీ సభ్యులు జె.జయలక్ష్మి, ఆర్.బృందావతి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, నాయకులు పి.చంటి, జె.యర్రన్నరెడ్డి, జి.జోగారావు, గురుమూర్తి, చిన్నబాబు, బొద్దంకి రాజు, బి.తులసీరావు, కె.సూర్యం, ఆర్.మురళీరెడ్డి, డి.కూర్మరావు, బి.ధనుంజయరావు, టి.ఆదినారాయణరెడ్డి, పి.సుధాకర్, టి.డిల్లేశ్వరరావు, బి.శ్రీను, బి.గోపాల్, శంకర్ ఉన్నారు.

టీడీపీ మోసపూరిత హామీలు నమ్మవద్దు

- ధర్మాన కృష్ణచైతన్య



నరసన్నపేట: లుకలాంలో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: అధికారం కోసం టీడీపీ సూపర్ సిక్స్ పేరిట తప్పుడు హామీలు ఇస్తోందని.. వీటిని నమ్మిమోసపోవద్దని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని లుకలాం, అంబోజీపేట, ముషిడిగట్టు, ఉప్పరిపేట, డోలపేట గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో 14 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మేలుచేయలేని టీడీపీ ఇప్పుడు అధికారం కోసం లేనిపోని ఆశలు చూపుతుందని అన్నారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథథకాలు అమలు కావాలంటే మరోసారి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చేనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా పేరాడ తిలక్‌ను, ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లుకలాం సర్పంచ్ తవిటినాయుడు(శ్రీను), వైస్ ఎంపీపీ చింత సత్యవతి, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నాయకులు సురంగి నర్సింగరావు, లుకలాపు రవి, దుల్ల రమణ, చింతల వెంటకరావు, చింతల సత్యన్నారాయణ పాల్గొన్నారు.

మామ తరపున కోడళ్ల ప్రచారం



నరసన్నపేట: మామయ్య కృష్ణదాస్ తరఫున ప్రచారం చేస్తున్న ధర్మాన శ్రావణి

నరసన్నపేట: వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా నరసన్నపేట నుంచి తమ మామయ్య ధర్మాన కృష్ణదాస్ పోటీ చేస్తున్నారు. ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోడళ్లు శ్రావణి, గ్రీష్మలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మేజరు పంచాయతీ నరసన్నపేటలోని మారుతీనగర్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తును చూపించి దానిపై రెండు ఓట్లు వేయాలని కోరారు. వారి వెంట సర్పంచ్ బూరల్లి శంకర్, వార్డు సభ్యులు ఆర్.శ్రీధర్ (బుజ్జి), మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు రమణసాహూ ఉన్నారు.



సంతబొమ్మాళి: ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు జగన్నాయకులు తదితరులు

ఫ్యాన్ గుర్తుపై ఓటువేయండి

సంతబొమ్మాళి: మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మండలంలోని ఉమ్మిలాడ, పాల తలగాం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్‌లు కెళ్లి లక్ష్మి, నక్కిట్ల అప్పన్న, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు అట్టాడ అరుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, అప్పలనాయుడు, కె.దామోదర్‌రావు పాల్గొన్నారు.

నేడు కృష్ణదాస్ పలు గ్రామాల్లో ప్రచారం

జలుమూరు: నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ శనివారం ఉదయం యలమంచిలి, అక్కురాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ విషయాన్ని ఎంపీపీ వాన గోపి శుక్రవారం తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

క్లుప్తంగా

కొత్తపల్లికి సత్కారం



చిన్నాచారిని సత్కరిస్తున్న సంఘ సభ్యులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ ఎల్‌సీగేటు వద్ద నిర్వహించిన వీరబ్రహ్మంగారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పలాస నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి ప్రధానభూమిక పోషించారు. దీంతో ఆయన్ని సంఘ సభ్యులు శుక్రవారం సత్కరించారు. స్వర్ణకార సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ తాలాభక్తుల బాలక్రిష్ణ, అండలూరి కోటేశ్వరరావు, విష్ణు ఆచారి, సంతోష్ పాల్గొన్నారు.

విశ్వశాంతి యజ్ఞం ప్రారంభం



విశ్వశాంతి యజ్ఞంలో హరేరామ-హరేకృష్ణ భక్త బృందం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని డొంకూరు మత్స్యకార గ్రామంలో విశ్వశాంతి యజ్ఞం శుక్రవారం వేదపండితుల సమక్షంలో ప్రారంభించారు. హరేరామ-హరేకృష్ణ నామ సంకీర్తన భజనా బృందాలు 72 గంటల పాటు నిరీవ్రామంగా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు యజ్ఞ కుండలిని దర్శించుకుంటున్నారు.

వైభవంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట



ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

కవిటి: మండలంలోని చిన్నజల్లుపుట్టుగలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం వైభవంగా నిర్వహించారు. లోళ్లపుట్టుగ కల్యాణ వెంకటేశ్వర ఆలయ అర్చకులు అప్పలస్వామి పర్యవేక్షణలో ప్రతిష్ట ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు, అభిషేకాలు చేశారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నర్తు శివాజీ, బెందాళం జయప్రకాష్, స్థానిక ప్రజాప్రతినిధులు బి.కిరణకుమారి, చందాన పూర్ణ, మండల జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, బదకల భాస్కరరావు తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రిటర్నింగ్ కేంద్రం పరిశీలన



వివరాలు సేకరిస్తున్న ఎన్నికల పరిశీలకుడు సందీప్ కుమార్

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సాధారణ పరిశీలకుడిగా వ్యవహరిస్తున్న ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ శుక్రవారం ఇచ్ఛాపురం రిటర్నింగ్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్ దొరతో కలిసి వివిధ విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధుల గురించి క్షుణంగా తెలుసుకుని, వారితో మాట్లాడి రిజిస్టర్లను తనిఖీ చేశారు. వాహనాలకు అమర్చిన జీపీఎస్ విధానం, సంబంధిత వాహనాలు ఎక్కడ ఉన్నది, నిఘా బృందాల కదలికలను పర్యవేక్షించారు. అనంతరం సోంపేట ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్, కవిటి మండలం సహలాలపుట్టుగలో పోలింగ్ బూత్‌ను పరిశీలించారు.

30న యువజన సంఘం వార్షికోత్సవం

పలాస: మండలంలోని మాకన్నపల్లి గ్రామంలో ఉన్న సూర్యోదయ యువజన సంఘం 28వ వార్షికోత్సవాన్ని ఈనెల 30వ తేదీన నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సంఘం అధ్యక్షుడు గేదెల దిలీప్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 'నేటి సమాజం-నాడు నేడు'అనే అంశంపై వ్యాసరచన, రాత్రికి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు 91498 70257 నంబర్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఓటే వజ్రాయుధం

ఇచ్ఛాపురం రూరల్: ఓటు హక్కు వజ్రాయుధమని సెర్ప్ ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. లెక్టర్, డీఆర్డీఏ పీడీ, స్వీప్ నోడల్ అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం వెలుగు సిబ్బందితో కలిసి ఆదిత్యా, స్వర్ణభారతి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాలల వద్దకు వెళ్లి గోడలపై ఓటు హక్కు కరపత్రాలను అతికించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వర్ణభారతి విద్యా సంస్థల అధినేత చాట్ల తులసీదాసురెడ్డి, ఆదిత్యా కళాశాల కరస్పాండెంట్ శమల్ల వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.



యంత్ర సాయం.. పండగలా వ్యవసాయం

- జిల్లాలో 291 యంత్ర సేవా పరికరాలు అందజేత
- రాయితీపై ట్రాక్టర్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు
- ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు రాయితీ



ఈ చిత్రంలో ఉన్న రైతు పేరు జలమాన హరికృష్ణ. పాతపట్నం మండలం పెద్ద లోగిడి గ్రామం. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో వలస వెల్లిపోదామనుకున్నారు. ఈ సమయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పాలిట దేవుడిలా మారి వ్యవసాయాంత్రీకరణాలు రాయితీపై ఇచ్చేందుకు ముందుకొచ్చి బ్యాంకు రుణం సైతం అందించేందుకు అవకాశాన్ని కల్పించారు. దీంతో రూ.10లక్షల విలువైన ట్రాక్టర్‌ను రూ.5లక్షలు బ్యాంకు రుణం, రూ.4లక్షలు సబ్సిడీ, లక్ష సొంత డబ్బులు పెట్టి తీసుకున్నారు. ఇప్పుడు తన వ్యవసాయ పనులు చేసుకోవడంతో పాటు గ్రామంలో మిగతా రైతులకు అద్దెకు ఇస్తూ ప్రతి నెలా మంచి ఆదాయం పొందుతున్నారు.

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ):



వ్యవసాయం దండగ అంటూ సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబే అప్పట్లో వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్టే తెలుగు దేశం పాలనలో అన్నీ రైతు వ్యతిరేక నిర్ణయాలే ఉండేవి. అడపాదడపా కొన్ని పథకాలు అమలు చేసినా అందులోనూ అక్రమాలే. నిజమైన రైతులకు న్యాయం జరిగేది కాదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక పరిస్థితి మారింది. అన్నదాత సంక్షేమమే లక్ష్యంగా పారదర్శకంగా పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండగా చేశారు. అలాంటి పథకాల్లో డాక్టర్ వైఎస్సార్ యంత్రా సేవా పథకం ఒకటి. సాగు వ్యయం కట్టడి చేయడమే లక్ష్యంగా అర్హులైన రైతులకు రాయితీపై ట్రాక్టర్లు, యాంత్రీకరణ పరికరాలు అందజేసి సేద్యకారులకు సాయంగా నిలిచారు. టీడీపీ హయాంలో రైతు రథాల పేరిట కోట్లాది రూపాయల కుంభకోణం చేసి తెలుగు తమ్ముళ్ల జేబులు నింపుకున్నారు. ఈ పరిస్థితికి స్వస్తి పలికి పారదర్శకంగా యంత్రపరికరాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో సాగుసలహా కమిటీలు ఏర్పాటు చేసి ఒక్కో గ్రూప్‌కు అన్ని రకాల రాయితీలతో వ్యవసాయాంత్రీకరణాలు, రుణాలు అందించి ప్రోత్సాహమందించారు.

పథకం అమలు ఇలా..

డాక్టర్ వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకం కింద మొత్తం 505 ట్రాక్టర్లు, 57 కంబైన్డ్ హార్వెస్టర్స్‌ను రైతులకు అందించారు. వరికోత, నూర్పిడి యంత్రాలను 40 శాతం రాయితీపై పంపిణీ చేశారు. ఒక్కో ట్రాక్టర్‌కు హార్స్‌పవర్ బట్టి రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు రాయితీ అందించారు. వరికోత, నూర్పిడి యంత్రానికి రూ.8.80 లక్షల రాయితీ వర్తింపజేశారు. ఐదురుగు చొప్పున ఉన్న గ్రూప్‌కి వ్యవసాయాంత్రీకరణాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీ పోగా మిగిలిన సొమ్మును డీసీసీబీ బ్యాంక్ ద్వారా రుణం అందించారు. తీసుకున్న రుణాన్ని మూడు నెలలకోసారి గానీ, ఆరు నెలలకోసారి గానీ చెల్లించే అవకాశం కల్పించారు.

సంవత్సరం	సీహెచ్‌సీ గ్రూపులు	రాయితీ (లక్షల్లో)
2021-2022	325 ఆర్‌బీకే స్థాయి+ 35క్లస్టర్‌స్థాయి	రూ.1323.52
2022-2023	306 ఆర్‌బికేస్థాయి+ 22 క్లస్టర్ స్థాయి	రూ.1294.537

పారదర్శకంగా..



గతంలో వ్యవసాయ యంత్రపరికరాలు అద్దెకు తీసుకురావాల్సి వచ్చేది. వేలాది రూపాయలు ఖర్చయినా లాభం వచ్చేది కాదు. తెలుగుదేశం జెండా మోసినవారికే రైతురథాలు అందించారు. ఈ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి రైతుకు వ్యవసాయాంత్రీకరణ పరికరాలు అందించారు. వ్యవసాయం దండుగ కాదు పండుగ అని నిరూపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జీవితకాలం రుణపడి ఉంటాం.

– తమ్మినాన రామయ్య, సీతాపురం, వజ్రపుకొత్తూరు మండలం

నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు



పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: నామినేషన్‌ను విజయంతం చేసిన ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ ధన్యవాదాలు తెలిపారు. గురువారం నిర్వహించిన నామినేషన్ ప్రచార యాత్రకు తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ కార్యకర్త పార్టీ విజయం కోసం సైనికుడిలా పనిచేయాలని కోరారు.

జిల్లుండలో ఆలయ ప్రతిష్ట

కాశీబుగ్గ: మందస మండలం జిల్లుండ గ్రామంలో శుక్రవారం గ్రామదేవత ఆలయ ప్రతిష్ట ఘనంగా జరిగింది. వీరభద్రమ్మ తల్లి నూతన ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో జిల్లుండతో పాటు పరిసర ప్రాంతీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాల పరిశీలన



అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్న ఆర్‌ఓ సుదర్శన్ దొర

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన అభ్యర్థుల సమక్షంలో నిష్పక్షపాతంగా పరిశీలన చేయడం జరిగిందని నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శన్ దొర అన్నారు. స్థానిక కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో నామినేన్ పత్రాలను శుక్రవారం క్షుణంగా పరిశీలించారు. నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థులుగా 13 మంది 20 సెట్లు నామినేషన్లు వేయగా, వివిధ పత్రాలు లేనందున నలుగురిని అనర్హులుగా పరిగణించారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు కలిసి తొమ్మిది మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సరైనవిగా నిర్ణయించడం జరిగిందన్నారు. 29న నామినేషన్ ఉపసంహరణ ఉంటుందన్నారు. తహసీల్దార్ ఎం.భాస్కర అప్పారావు ఉన్నారు.

పలాస నియోజకవర్గంలో 4 నామినేషన్లు తిరస్కరణ



పలాస: నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

పలాస: పలాస నియోజకవర్గానికి సంబంధించి నాలుగు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యినట్టు ఎన్నికల అధికారి డాక్టరు భరత్‌నాయక్ చెప్పారు. పలాస తహసీల్దర్ కార్యాలయంలో వివిధ పార్టీల అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను నాయకుల సమక్షంలో శుక్రవారం పరిశీలించారు. వీటిలో గౌతు శివాజీ, సీదిరి శ్రీదేవి, మజ్జి శ్రీదేవి, బమ్మిడి శ్రీనివాసుల నామినేషన్లను తిరస్కరించినట్టు భరత్ నాయక్ చెప్పారు. మరో పది నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు పేర్కొన్నారు.

విద్యార్థి జీవితం ఎంతో ప్రధానం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడో ఏడాది విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థి జీవితం అత్యంత ప్రధానమైనదన్నారు. ఎలాంటి తప్పటడుగులు వేయకుండా భవిష్యత్‌ను నిర్మించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి ఆశయాలతో ముందుకెళ్లాలన్నారు. గత సెమిస్టర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతిరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.మధుబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మందసలో మంత్రి సీదిరి ప్రచారం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మందస మండలంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం వీరగునమ్మపురం, కుంటికోట, కమలాపురం, అచ్యుతాపురం, వాసుదేవపురం, సాయంత్రం పిడి మందస, మధ్య, దేవుపురం, మహాదేవుపురం, నరసింగిపురం, చత్రపురం, కుంబుగాం గ్రామాల్లో మంత్రి ప్రచారం చేస్తారు.

శ్రీనివాస రామానుజన్‌కు నివాళులు



రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కంచిలి: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ వర్ధంతిని మండలంలోని చొట్రాయిపురం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ఎం.తిరుపతిరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస రామానుజన్ లక్కీ నంబర్ 1729 గూర్చి గణిత అవధాని, పాఠశాల హెచ్‌ఎం తిరుపతిరావు వివరించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ కూడా చిన్న, చిన్న విషయాలకు ఫోన్‌పై ఆధారపడి, తమ జ్ఞాపక శక్తిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు-సంక్షేమానికి చోటు



వజ్రపుకొత్తూరు రూరల్: గరుడబద్ర ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు



కంచిలి: కుత్తుంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న పిరియా విజయ



సోంపేట: పలాసపురం ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద



వజ్రపుకొత్తూరు: మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

ప్రచార పర్వం

- ఎన్నికల ప్రచారంలో మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గరుడబద్ర, రాజాం పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్దాన ప్రాంతాన్ని 60 ఏళ్లు పాలించిన గౌతు కుటుంబం చేయలేని, వారికి చేతకాని అభివృద్ధి పనులను కేవలం తన ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో చేసి చూపించామని అన్నారు. సుమారు రూ. 80 కోట్లు వ్యయంలో కిడ్నీ పరిశోధన కేంద్రం, 200 పడకల ఆస్పత్రితో పాటు రూ. 700 కోట్లు వ్యయంతో వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు ఏర్పాటు చేసి ఇంటింటికీ మంచినీటిని అందించిన తమకే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే తమను అశీర్వదించి గెలిపించాలని కోరారు. కాగా ఎన్నికల ప్రచారంలో మంత్రి అప్పలరాజుకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జగనన్న పాటలకు యువతి యువకులు, మహిళల నృత్యాలు చేస్తూ జోష్ నింపారు. అప్పలరాజుకు మహిళలు తిలకం దిద్ది హరతులు పట్టారు. పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అవ్వాతాతలు అశీర్వదిస్తూ వారి పూర్తి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రి సతీమణి సీదిరి శ్రీదేవి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, సర్పంచ్‌లు గూడ గిరిజ, పిట్ట గీతారాణి, పార్టీ నాయకులు గూడ ఈశ్వరరావు, పిట్ట జోగారావు, గూడ భాస్కరరావు, వై.ధర్మారావు, సీహెచ్ పాపారావు, సంతోష్ ఉన్నారు.

మున్సిపాలిటీలో మంత్రి సీదిరి ప్రచారం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ నాలుగో వార్డులో గురువారం రాత్రి మంత్రి సీదిరి అప్పలరాజు ఎన్నికల ప్రచారం చేశారు. ఆయనకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికి హారతిలిచ్చారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని మంత్రి కోరారు. వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ రాజ్యం

కంచిలి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ రాజ్యం సాధ్యపడుతుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండలంలోని కుత్తుం పంచాయతీ పరిధిలో శుక్రవారం ఇంటింటా ప్రచారాన్నినిర్వహించారు. సీఎం జగన్ జనరంజకమైన పాలన అందించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కీలు సత్యనారాయణ, మార్పు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో ప్రజాపరిపాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురపాలక సంఘం పరిధి రత్తకన్నలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. సీఎం జగన్ అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడి ఆదిరెడ్డి, చిడిపోతు జగన్నాయకులు, బొబ్బిలి భూదేవి, పి.మధుమూర్తి, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లీ, పార్టీ నాయకులు పిలక సంతు, పిలక విజయ్‌భాస్కర్, కాళ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

కంచిలి: రానున్న ఎన్నికల్లో ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి కోరారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో మండపల్లి, చిన్న మండపల్లి, అమ్మవారిపుట్టుగ, ఒరియా నారాయణపురం, బంజిరి నారాయణపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక సర్పంచ్ మాదిన రజని, మాదిన ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార హోరు..

సోంపేట: మండలంలోని పలు పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరపున పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రచారం నిర్వహించారు. పలాసపురంలో జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోధ, సర్పంచ్ తడక జోగారావు ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగాపేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. బారువ మేజర్ పంచాయతీలో సర్పంచ్ యర్ర రజనీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైస్ ఎంపీపీ గురాల శ్రీను, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా.. మరో ఆవకాశం ఇవ్వండి

వజ్రపుకొత్తూరు: ఐదేళ్లలో పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత తమదేనని, మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. మండలంలోని అనంతగిరి, వుంటర్ ఉండ్రుకుడియా పంచాయతీల పరిధిలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవినీతి లేని పారదర్శక పాలన అందించారన్నారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, పార్టీ నాయకుడు ఉదయ్‌కుమార్, సర్పంచ్‌లు మల్లేశ్వరస్వామి, మరడ భాస్కరరావు, కొర్ల వెంకటేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, వైస్ ఎంపీపీలు వంక రాజు, తమ్మినేని శాంతారావు, ఎంపీటీసీ సభ్యుడు యు.కామేశ్వరరావు, హేమంత్, నర్తు లక్ష్మీనారాయణ, తడేలా మహేష్, మరడ మనోజ్, హనుమంతు వెంకటదొర, చింత హేమారావు ఉన్నారు.



కాశీబుగ్గ: నాలుగో వార్డు ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు



కంచిలి: కుత్తుంలో కరపత్రం అందజేస్తున్న పిరియా విజయ



సోంపేట: బారువలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ యర్ర రజని, పార్టీ నాయకులు



కంచిలి: మండపల్లి పంచాయతీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇచ్ఛాపురం: రత్తకన్నలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి